2 లో..



## దీక్షా దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 25 నవంబర్ 2025 పేజీలు : 14



# నేడే మూడవ విడత వడ్డీ లేని రుణాల పంపిణీ

అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం.

హాజరు కానున్న మంత్రులు, ఎంపీలు, శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు ప్రజాప్రతినిధులు

రాష్ట్రంలోనే అత్యధికంగా 26.34 కోట్ల రూపాయల వడ్డీ లేని ఋణాలు నల్గొండ జిల్లాకు కేటాయింపు

నల్గొండ జిల్లాలో వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తాం

జిల్లా కలెక్టర్ జిల్లా త్రిపాఠి వెల్లడి



**నల్గొండ నవంబర్ 24(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇదివరకే రెండు విడతల్లో వడ్డీలేని రుణాలు పంపిణీ చేయగా, మంగళవారం మరోసారి మూడో విడత పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలను పంపిణీ చేయనుంది. ...మిగతా 2లో

## ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిపై అభిమానం.. 100 అడుగుల ఫ్లెక్సీ ఆవిష్కరణ

మాజీ కౌన్సిలర్ షేక్ షఫీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం

**కోదాడ టౌన్, నవంబర్ 24 (ప్రజా జ్యోతి):**

? కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం రూ. 5 కోట్లతో చేపట్టిన



పనులకు శంకుస్థాపన చేయడానికి వచ్చిన సందర్భంగా ఆమెపై అభిమానం వెల్లివిరిసింది. మాజీ కౌన్సిలర్ షేక్ షఫీ తన అభిమానాన్ని చాటుకుంటూ క్రేన్ సహాయంతో 100 అడుగుల భారీ ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. ఈ భారీ ఫ్లెక్సీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల చిత్రాలు ఆకట్టుకున్నాయి. మైనార్టీల సంక్షేమం పట్ల ఎమ్మెల్యే చూపిస్తున్న చొరవకు కృతజ్ఞతగా ఈ భారీ ఫ్లెక్సీని ఏర్పాటు చేసినట్లు షేక్ షఫీ తెలిపారు.



# ప్రజావాణికి మొత్తం 66 దరఖాస్తులు

రాష్ట్ర,జిల్లా స్థాయి ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలి

జిల్లా అదనపు కలెక్టర్ కె.సీతారామరావు

**సూర్యాపేట కలెక్టరేట్,నవంబర్ 24(ప్రజాజ్యోతి):**

సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల వద్ద నుండి అర్జీలను స్వీకరించారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్యలకి సంబంధించి 25 దరఖాస్తులు, ఎంపీడీవోలకు 11,డిడబ్ల్యుఓ కు 4,ఆర్డిఓ లకు 3 మిగిలిన 23 దరఖాస్తులు వివిధ ...మిగతా 2లో



## యాదగిరిగుట్టలో మంత్రి కోమటిరెడ్డికి పూర్ణ కుంభ స్వాగతం.

**యాదగిరిగుట్ట నవంబర్ 24(ప్రజా జ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సోమవారం యాదగిరిగుట్ట



పుణ్యక్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా టెంపుల్ ఈవో వెంకట్రావు ఆధ్వర్యంలో ఆలయ పూజారులు మంత్రికి ఘనంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ప్రత్యేక దర్శనం చేయించి, వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం మంత్రికి లడ్డు ప్రసాదం, స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. మంత్రి వెంట యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్, ఉన్నారు.

# ఈ నెల 29న దీక్షా దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**



**నల్గొండ నవంబర్ 24 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

నల్గొండ జిల్లా, కట్టంగూరు మండల కేంద్రంలో మీడియా సమావేశం నిర్వహించిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ ఈ నెల 29న దీక్షా దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నకిరేకల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. దీక్షా దివాస్ సందర్భంగా అన్ని మండల కేంద్రాల్లోనీ ప్రధాన కూడళ్లలో ఫ్లెక్సీలు బ్యానర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. దీక్షా దివాస్ సందర్భంగా కెసిఆర్ చేసిన ఉద్యమ పోరాటం, గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు గుర్తు చేయాలని ఆయన సూచించారు. తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అన్న తెగువతో నాలుగు కోట్ల మందిని ఏకం చేసి, కాశ్మీర్ నుండి కన్యా కుమారి వరకు అన్ని రాజకీయ వ్యవస్థలను ఒప్పించి మెప్పించి కుల మతాలకు అతీతంగా ఏకం చేసిన దీక్షా దివాస్ ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. నకిరేకల్ మండల శ్రేణులు బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో కేసీఆర్ మంజూరు చేసిన 100 పడకల ఆసుపత్రి వద్ద కేసీఆర్ ఫోటోకి పాలాభిషేకం చెయ్యాలనీ పిలుపునిచ్చారు. కట్టంగూరు మండల శ్రేణులు అయిటిపాముల లిఫ్ట్ వద్ద కెసిఆర్ ఫోటోకి పాలాభిషేకం చేసి అనంతరం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేయాలని తెలిపారు. నార్కట్ పల్లి, రామన్నపేట మండల ప్రజలు సెంట్రల్ లైటింగ్ డివైడర్స్ వద్ద కేసీఆర్ ఫోటోకి పాలాభిషేకం చేసి, ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేయాలని తెలిపారు. చిట్యాల, కేతేపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మండల కూడళ్లలో కేసీఆర్ ఫోటోకి పాలాభిషేకం చెయ్యాలనీ ఆయన పిలుపునిచ్చారు.

# ప్రజావాణికి మొత్తం 66 దరఖాస్తులు

**రాష్ట్ర,జిల్లా స్థాయి ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలి**

**జిల్లా అదనపు కలెక్టర్ కె.సీతారామరావు**

(మొదటి పేజీ తరువాయి)

శాఖలకి చెందినవని ,మొత్తం 66 దరఖాస్తులు వచ్చాయని వాడిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించడం జరిగిందని అదనపు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.జిల్లా డివిజన్ మండల కార్యాలయాల్లో చాలా రోజులుగా ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్లో ఉన్నాయని వాటిని పరిష్కరించుటకు సమయం కేటాయించాలని లేకపోతే చర్యలు తీసుకుంటామని ఆదేశించారు వారం రోజుల్లో రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి ప్రజావాణి ఫిర్యాదు స్టేటస్ పై సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణుమాధవ్,డి ఆర్ డి ఓ వివి అప్పారావు,హౌసింగ్ పిడి సిద్ధార్థ,అసిస్టెంట్ లేబర్ కమిషనర్ అరుణ,డీ ఏ ఓ శ్రీధర్ రెడ్డి డి డబ్ల్యూ ఓ నరసింహారావు,వెల్ఫేర్ అధికారులు శంకర్,దయానందరాణి,నరసింహారావు,శ్రీనివాస్ నాయక్,డిఇఓ అశోక్,డి ఐ ఈ ఓ భాను నాయక్, డిఎంహెచ్వో వెంకటరమణ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నేడే మూడవ విడత వడ్డీ లేని రుణాల పంపిణీ

**అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం.**

**హాజరు కానున్న మంత్రులు, ఎంపీలు, శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు ప్రజాప్రతినిధులు**

**రాష్ట్రంలోనే అత్యధికంగా 26.34 కోట్ల రూపాయల వడ్డీ లేని ఋణాలు నల్గొండ జిల్లాకు కేటాయింపు**

**నల్గొండ జిల్లాలో వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తాం**

**జిల్లా కలెక్టర్ జిల్లా త్రిపాఠి వెల్లడి**

(మొదటి పేజీ తరువాయి)



ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 304 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను స్వయం సహాయక మహిళా సంఘాలకు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నది. ఈ విషయంపై రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సోమవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, డిఆర్డిఓలు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఈ విషయం తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో ఇందిరా మహిళల శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నల్గొండ జిల్లాకు మూడు లక్షల 66,000 చీరలు రాగా, 3 లక్షల చీరలను ఇదివరకే పంపిణీ చేయడం జరిగిందని, సోమవారం రాత్రి వరకు గ్రామస్థాయిలో చీరల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని తెలిపారు. వడ్డీ లేని రుణాల కింద నల్గొండ జిల్లాకు రాష్ట్రంలోనే అత్యధికంగా 26.34 కోట్ల రూపాయలు విడుదల చేయడం పట్ల ఆమె ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో మూడవ విడత వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమాన్ని సవ్యంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతకుముందు రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమాన్ని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో పెద్ద ఎత్తున నిర్వహించాలని ఆదేశించారు.వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని శాసనసభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించాలని, ఆయా నియోజకవర్గ కేంద్రంలో మండలాలకు, గ్రామ సమాఖ్యల ఓ బి ఓ లను పిలవాలని, వడ్డీ లేని రుణాల నిధులను సోమవారమే విడుదల చేసిన్నట్లు ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులందరిని ఆహ్వానించాలని చెప్పారు. రాష్ట్రంలో



మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకంగా భావించిన ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం బాగుందని జిల్లా కలెక్టర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండడం పట్ల ఆయన అభినందించారు. చీరల నాణ్యత బాగున్నట్లు తమకు రాష్ట్ర వ్యాప్తంగా సమాచారం వస్తున్నదని తెలిపారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ పట్ల మహిళలు సంతోషంగా ఉన్నారని, వారి కళ్ళలో ఆనందం వ్యక్తం అవుతున్నదని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు వారిని వ్యాపార పరంగా అభివృద్ధి చేయాల్సి ఉందని, బ్యాంక్ లింకేజీ కింద ఎక్కువ మొత్తంలో రుణాలు, వడ్డీ లేని రుణాలు, చీరల పంపిణీ కొనసాగుతున్నట్లు ఆమె తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం, వడ్డీ లేని రుణాలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదని, 3,50,000 మహిళా స్వయం సహాయక సంఘాలకు మూడవ విడతన పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. శాసనసభ సభ్యుల సమక్షంలో వీటిని ఇవ్వాలని తెలిపారు. సెర్ప్ సీఈవో దివ్యదేవరాజన్ మాట్లాడుతూ వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించేందుకు ఆర్డీవోలు, ప్రత్యేకధికారుల ఆధ్వర్యంలో అసెంబ్లీ నియోజకవర్గంలో కార్యక్రమాన్ని నిర్వహించాలని, ఈ కార్యక్రమానికి మండల గ్రామ ఓ బి సభ్యులను పిలవాలని, ఈ విషయంపై పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని, జిల్లా ఇన్చార్జి మంత్రితోపాటు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని, ఈ కార్యక్రమానికి వారిని ఆహ్వానించాలని చెప్పారు. జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మాధవి మాట్లాడారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, హాజరయ్యారు.



# మహమ్మద్ బడాసాహెబ్ మృతి పట్ల సిపిఎం సంతాపం ?





**గుండాల, నవంబర్ 24 (ప్రజా జ్యోతి):**

సీపీఎం ఉద్యమ సహచరుడు, పార్టీ గుండాల మండల కమిటీ సభ్యుడు మహమ్మద్ ఖలీల్ తండ్రి మహమ్మద్ బడాసాహెబ్ (90) అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం రాత్రి కన్నుమూశారు.సోమవారం ఆయన భౌతిక దేహాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, జిల్లా కార్యదర్శి కామ్రేడ్ యండి జహాంగీర్ సందర్శించి జోహార్లు అర్పించి సంతాపం తెలిపారు.వారి కుటుంబ సభ్యులు సలీం, ఖలీల్, మహబూబ్, రేష్మ, పర్మీన్, ఫాతిమా, చాంద్ బీ లను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు మద్దెపురం రాజుమండల కార్యదర్శి పోతరబోయిన సత్యనారాయణబత్తిని బిక్షం, బాలయ్య, సైదులు, లింగయ్యమరియు మరికొందరు. మహమ్మద్ బడాసాహెబ్ మరణం పార్టీకి తీరని లోటు అని నేతలు అన్నారు.

# సమస్యలు పరిష్కరించాలంటూ ఎమ్మెల్యేకు వినతి

## రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలి

**కోదాడ టౌన్, నవంబర్ 24 (ప్రజా జ్యోతి):**

ఉద్యోగ విరమణ పొందిన విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పలువురు ఉద్యోగులు కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి వినతిపత్రాన్ని అందించారు. సోమవారం ఎమ్మెల్యే వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనకు వచ్చిన సందర్భంగా తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల సాధన సమితి కోదాడ అధ్యక్షులు పొనుగోటి కోటయ్య ఆధ్వర్యంలో పలువురు విశ్రాంత ఉద్యోగులు ఎమ్మెల్యేని కలిసి సమస్యను వారి దృష్టికి తీసుకువెళ్లారు. 2024 మార్చి నుండి పదవి విరమణ పొందిన వారు నేటి వరకు వారికు రావాల్సిన బెనిఫిట్స్ అందక అనేక ఇబ్బందులు పడుతున్నారని నెలవారి వాయిదాలు, అప్పులు తీర్చలేక అనారోగ్య సమస్యలతో ఎంతోమంది ప్రాణాలు వదులుతున్నారని తక్షణమే తమ సమస్యను పరిష్కరించవలసిందిగా కోరారు. స్పందించిన ఎమ్మెల్యే తమ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో షేక్ బాలేమియా, హుస్సేన్ సాహెబ్, అప్పిరెడ్డి, నాగేశ్వరరావు, నరసింహారావు, లక్ష్మీ నరసయ్య, బావ సింగ్, రమేష్ బాబు, పాల్గొన్నారు.



# ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ కాంట్రాక్ట్ కార్మికుడికి న్యాయం చేయాలి

## బి ఎం ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు జంగా రెడ్డి



**మిర్యాలగూడ, నవంబర్ 24,( ప్రజాజ్యోతి ):**

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కు గురై తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న కాంట్రాక్ట్ కార్మికుడు గణేష్ కు న్యాయం చేయాలని భారతీయ మజ్దూర్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మజ్జిగపు జంగారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని ఆరాధ్య హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాధితుడు గణేష్ ను పరామర్శించి మనోధైర్యం నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితుడు గణేష్ కొంతకాలంగా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద నిర్మితమవుతున్న యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ పనులను నిర్వహిస్తున్న ఓ కంపెనీలో కాంట్రాక్ట్ కార్మికుడిగా పని చేస్తున్నారని కాగా శనివారం నాడు ప్రమాదవశాత్తు విద్యుత్ ప్యానెల్ బోర్డు నుండి తీవ్ర విద్యుత్ ఘాతంతో తీవ్రంగా గాయపడ్డాడని, అతడిని హుటాహుటిన మిర్యాలగూడలోని ఆరాధ్య హాస్పటల్కి తరలించిన సదరు కంపెనీ సిబ్బంది, ఇప్పటివరకు తిరిగి చూడలేదన్నారు. ఈ విషయంపై సదరు కాంట్రాక్టర్ తో తాము మాట్లాడగా సరైన స్పందన లేదని అన్నారు. ఇప్పటికైనా లేబర్ కమిషన్ అధికారులు స్పందించి చర్యలు తీసుకొని, కార్మికునికి తగిన న్యాయం చేయాలని, లేనిపక్షంలో తాము బాధితుడు తరపున పోరాటానికి సిద్ధమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి,డివిజన్ కార్యదర్శి దేవరశెట్టి అనిల్ కుమార్ తదితరులు ఉన్నారు.

# చలి పంజా

**ఆలేరులో పెరిగిన చలి తీవ్రత.**

**అల్లాడుతున్న రైతులు ,వృద్ధులు**

**ఉదయం 10 గంటల వరకు తగ్గని చలి.**

**హాస్టల్లో విద్యార్థుల అవస్థలు.**

**ఆలేరు నవంబర్ 24 (ప్రజా జ్యోతి)**

గత వారం రోజులుగా ఆలేరు మండలం తోపాటు పట్టణంలో చలి తీవ్రత విపరీతంగా పెరిగింది. శీతాకాలం ప్రారంభమైన నాటి నుండి




ఎన్నడు లేని విధంగా పెరిగిన చలి రాత్రి ఐదు గంటలకు మొదలై ఉదయం 10 గంటల వరకు తగ్గడం లేదు. పంట కోతల సమయంలో రైతులు సరైన వసతులు లేక ప్రభుత్వ వసతి గృహాల విద్యార్థులు, చలిని తట్టుకోలేక పోతున్నారు.వృద్ధులు మంట కాచుకుంటూ ఉపశమానం పొందుతున్నారు . ఈ చలి తీవ్రత కారణంగా చంటి పిల్లలకు దగ్గు ,జ్వరం, జలుబు వంటి అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారు. వయసు పైబడిన వారు ఉన్ని దుస్తులు ధరిస్తూ తలపాగా చుట్టుకుని జాగ్రత్త పడుతున్నారు. పెద్దలు యువకులు చిన్నారులు స్వెటర్లు వేసుకుని చెవిలోకి గాలులు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. చలి తీవ్రత పెరగడంతో ఉన్ని దుస్తుల డిమాండ్ పెరిగింది రాత్రి 7 అయిందంటే పట్టణ ప్రాంతాల్లోని ప్రధాన వీధుల తో పాటు మండల కేంద్రంలోని పలు గ్రామాలలో ప్రధాన వీధులలో జనాలు లేక వేలవేల బోతున్నారు.

**రైతుల అవస్థలు, విద్యార్థుల ఇబ్బందులు.**

ప్రస్తుతం పంట కోతల సమయంలో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చలినీ సైతం లెక్కచేయకుండా హార్వెస్టర్ మిషన్లు వచ్చిందంటే చాలు మెకువజమునే వ్యవసాయ బావుల వద్దకు వెళ్ళి వరి పంట ను కోపిస్తారు. హాస్టల్లో ఉండే విద్యార్థులు చలి తీవ్రతతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వసతి గృహాలలో పరుపులు మంచాలు లేక నేలపై పడుకునే విద్యార్థులు చలిని తట్టుకోలేక వణుకుతున్నారు. విద్యార్థులు వేడినీళ్లతో స్నానం చేయలేని పరిస్థితి ఉంది కాబట్టి చల్లటి నీళ్లతో స్నానం చేసి ఎండకు నిలబడవలసి వస్తుంది.

**అనారోగ్య సమస్యలు వస్తున్నాయి.**

పెరిగిన చలి తీవ్రతతో చాలామంది అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. చలిని తట్టుకోలేక సర్ది, దగ్గు ,గొంతు నొప్పి లతో బాధపడటమే కాకుండా జ్వరాల బారిన పడుతున్నారు. చలి తీవ్రతతో చిన్నపిల్లలు కు జలుబు అయ్యి దావకానలో అడ్మిట్ అవుతున్నారు.

**జాగ్రత్తగా ఉండాలి.**

చలి తీవ్రత పెరిగినందున చిన్నపిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని తల్లిదండ్రులకు సూచనలు ఇచ్చారు. చిన్నపిల్లలకు మంచి ఉన్ని దుస్తులు ధరించి జలుబు రాకుండా చూసుకోవాలి. గోరువెచ్చని నీళ్లు తాగించాలని పిల్లలకు వేడి ఆహార పదార్థాలు పెట్టాలన్నారు. పిల్లలు మంకీ క్యాప్ మాస్క్ పెట్టుకునేలా చూడాలన్నారు.

**ఆలేరు సిహెచ్సి సూపర్డెంట్ స్వప్న రాథోడ్.**

# స్థానిక ఎన్నికల ముందు చేనేత రుణమాఫీ చేసి కార్మికులకు న్యాయం చేయాలి

### గుండు వెంకటనర్సు చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి

మోత్కూరు నవంబర్ 24 (ప్రజాజ్యోతి)



యాదాద్రి భువనగిరి జిల్లా ముత్కూర్ స్థానిక ఎన్నికల షెడ్యూలుకు ముందే చేనేత కార్మికుల రుణమాఫీ అమలు చెయ్యాలని, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోత్కూర్ లో చేనేత కార్మికులతో కలసి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ. చేనేత కార్మికులు తమ సమస్యలు పరిష్కరించి, ప్రభుత్వం ప్రకటించిన చేనేత రుణమాఫీ, నేతన్న భరోసా వెంటనే అమలు చెయ్యాలని కోరుతూ చేనేత కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన సందర్భంగా స్పందించిన ప్రభుత్వం చేనేత రుణమాఫీకి 33 కోట్లు విడుదల చేసినట్లు ప్రకటన చేసి, ఆర్థిక శాఖకు నిధులు కూడ విడుదలకు ప్రభుత్వం ఆదేశాలు ఇస్తున్నట్లు తెలిపిందని, అది వెంటనే అమలు చేసి కార్మికుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదలైతే ఇంకా జాప్యం జరిగే అవకాశం ఉందని, ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించి దాదాపు పద్దెనిమిది నెలలు కావస్తుందని, అప్పులు కట్టాలని బ్యాంకు అధికారులు చేనేత కార్మికులను వేదిస్తున్నారని అన్నారు. స్థానిక ఎన్నికల షెడ్యూలుకు ముందే రుణమాఫి అమలు చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు జెల్ల నాందేవ్, జెల్ల సత్యనారాయణ, వద్దేపల్లి తదితరులు ఉన్నారు.

# మహిళలకు పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం:

### ఏఎంసి చైర్పర్సన్ తిరుపతమ్మ సుదీర్.



నడిగూడెం, నవంబర్ 24, ప్రజా జ్యోతి:

తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పిస్తుందని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. సోమవారం నడిగూడెం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం నందు ఇందిరా మహిళా శక్తి చీరలను మహిళలకు పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో 662 సంఘాలకు మంజూరైన 7044 మంది మహిళలకు చీరలు పంపిణీ చేసినట్లు తెలిపారు. రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని, తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలను అమలు చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్సూర్ నాయక్,ఏపిఎం దుర్గాప్రసాద్,జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు సరిత, పంచాయతీ కార్యదర్శి ఉమారాణి, సి సి శ్రీనివాసరావు, మహిళా సంఘం ప్రతినిధులు జ్యోతి,ఉమా,లావణ్య, రేషన్ డీలర్లు మాధవి, కల్పన, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దున్న శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బోళ్ల నర్సిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు చిల్లంచర్ల సత్యనారాయణ,దున్నా లింగయ్య,గుండు విజయరామారావు,వల్లెపు శ్రీనివాస్,దున్నా రాజు,కాసాని శివకృష్ణ , శ్రీరాముల శ్రీను, జలాలుద్దీన్,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బోనగిరి ఉపేందర్, నాయకులు ఎండి రఫీ,తంగళ్ళ లింగయ్య,అంగన్ వాడి టీచర్లు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి వేడుకలను జయప్రదం చేయండి

కోదాడ టౌన్, నవంబర్ 24 (ప్రజా జ్యోతి):





సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో ఉన్న బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకులు ఓర్సువేళంగి రాజు ఇంటివద్ద మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేళంగిరాజు మాట్లాడుతూ.. రేపు సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా మై భారత్ అధికారుల ఆధ్వర్యంలో యూనిటీ మార్చ్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి గుజరాత్ కు చెందిన రాజ్యసభ సభ్యులు కేవీ సింగ్ దేవ్ జాల హాజరవుతున్నారని తెలిపారు. రేపు ఉదయం 9 గంటలకు కోదాడ బోయ్స్ హై స్కూల్ నుంచి విష్ణు రామ్ థియేటర్ వరకు యూనిటీ మార్చ్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన వంగవీటి శ్రీనివాస్ కు శాలువాకప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో.. ఆత్మ నిర్భర్ భారత్ సంకల్ప్ అభియాన్ జిల్లా కన్వీనర్ ఓరుగంటి పురుషోత్తం, కో కన్వీనర్ సుంకర లింగ రెడ్డి, కట్టుకోజ్ నాగేంద్ర చారి, అంబటి సుధాకర్ రెడ్డి, కొండ శ్రీనివాస్, వంగాల పిచయ్య, ఇస్లావత్ రవి నాయక్, దేవునూరి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# టి పి యు ఎస్ ఉపాధ్యాయ సంఘం ఏకగ్రీవ ఎన్నిక





పెన్ పహాడ్ నవంబర్ 24(ప్రజా జ్యోతి): టి పి యు ఎస్ ఉపాధ్యాయ సంఘం మండల కేంద్రంలో జరిగిన సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహించారు. సమావేశంలో నేరెళ్ల దేవరాజు టి పి యు ఎస్ జిల్లా అధ్యక్షుని ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి కనీసం ఒక ఉపాధ్యాయుడు మరియు ప్రాథమికోన్నత పాఠశాల లో బోధించే భాషలో ప్రతి సబ్జెక్టు కు కనీసం ఒక ఉపాధ్యాయుడు అదేవిధంగా ఉన్నత విద్యలో ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తికి అనుసరించి ప్రతి సబ్జెక్టు కు ఉపాధ్యాయుడు ఉండాలి .యుజిసి మరియు యన్.యి .పి నిబంధనలు అమలు చేయాలన్నారు. ఎం పీ యు పి ఎస్ ధర్మాపురం పాఠశాలలో పనిచేస్తున్న నాగిరెడ్డి జితేందర్ రెడ్డి నీ మండల అధ్యక్షులుగా, జెడ్పిహెచ్ఎస్ పెన్ పహాడ్ పాఠశాలలో పనిచేస్తున్న ధనేశ్వరరావును మండల ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందనీ లింగంపల్లి హరిప్రసాద్ ఎన్నికల పరిశీలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామినేని శ్రీనివాస్ , సారగండ్ల సురేష్,కళావతి, జగన్నాథచారి, శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు

# బీసీలకు 42% రిజర్వేషన్ అమలు వరకూ పోరాటం కొనసాగుతుంది : డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్

కొండమల్లేపల్లి, నవంబర్ 24,(ప్రజాజ్యోతి) :

బీసీలకు న్యాయం జరిగే వరకూ తమ పోరాటం ఆగదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు.సోమవారం మండల కేంద్రంలో బీసీలకు చట్టసభలలో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలనే డిమాండ్‌తో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేర్చి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలను రద్దు చేసి, ముందుగా చట్టసభలలో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతే ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు. బీసీ వర్గాలకు సముచిత హక్కులు లభించే వరకు పోరాటం కొనసాగుతుందని, ప్రతి బీసీ కార్యకర్త, నాయకుడు ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అవకాశాలు కల్పించేందుకు అందరూ కట్టుబడి పని చేసి, బీసీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, నూతన గంటి ఈశ్వర్, ఏరుకొండ రాము, గిరి వెంకటయ్య, రామస్వామి, కోట్ల జగదీష్, ఎంఎ కైసర్ ఖాన్, బొడిగ శంకర్, పెద్ది శెట్టి సత్యనారాయణ, బీసీ రాజ్యాధికార సమితి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కర్ణ కంటి రజనీకాంత్, మండల అధ్యక్షుడు సిలువేరు శ్రీధర్, భూతరాజు భరత్, మల్లేష్, యాదగిరి, నూతన గంటి జగన్, తోటపల్లి వెంకటేష్ తదితర బీసీ సంఘ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కల్లుగీత కార్మికుని చికిత్స కొరకు ఆర్థిక సాయం

**నాంపల్లి, నవంబర్ ,24(ప్రజా జ్యోతి):**

మండల కేంద్రానికి చెందిన కళ్ళు గీత కార్మికుడు పానగంటి శ్రీను గౌడ్(48) ఇటీవలే ప్రమాదవశాత్తు ఈత చెట్టుపై కళ్ళు గీస్తుండగా అకస్మాత్తుగా కింది నుండి గడ్డిలో మంటలు చెలరేగడంతో ఒక్కసారిగా ఉలిక్కిపడి మంటల్లో పడిపోయారు. దీంతో చర్మం కాలీ తీవ్ర గాయాలయ్యాయి. శ్రీను కుటుంబ పోషణ నిమిత్తం వృత్తి పనైన చెట్టు నుంచి తీసిన కళ్ళు అమ్ముకొని జీవనం పొందుతున్న తరుణంలో తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ నాయకులు గజ్జల శివారెడ్డి బాధితునికి చికిత్స నిమిత్తం కొరకు రూ. 15, 000 ఆర్థిక సాయం అందజేశారు. ప్రభుత్వం గీత కార్మికులను ఆదుకోవాలని తెలిపారు. ఆయన వెంట మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎస్కే చాంద్ పాషా, మాజీ వార్డు సభ్యులు దేవిరెడ్డి సుధాకర్ రెడ్డి, పూల యాదగిరి, నాయకులు జాల ముత్యాలు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# పద్మశాలీలు రాజకీయ శక్తిగా ఎదగాలి

## -చెరుపల్లి రఘుపతి నేత,



నార్కట్ పల్లి, నవంబర్ 24 ( ప్రజా జ్యోతి ): బిసి వర్గానికీ చెందిన పద్మశాలి ముద్దుబిడ్డ శ్రీ పున్న కైలాష్ నేత నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ డిసిసి అధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ పద్మశాలి సమాజాన్ని గుర్తించి పదవిని ఇచ్చినందుకు బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి చెందిన చెరుపల్లి రఘుపతి నేత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..పద్మశాలీలు రాజకీయ శక్తిగా ఎదిగి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా రాజకీయంగా అనేక పదవులను సాధించి పద్మశాలి కుటుంబాలకు మరియుసమాజానికి మంచి పేరు తేవాలన్నారు.

### విద్యార్థి సర్వతోముఖాభివృద్ధిలో తెలుగు భాష ఎంతో కీలకం

నాంపల్లి,నవంబర్,24(ప్రజా జ్యోతి):నాంపల్లి, మర్రిగూడ, చింతపల్లి, గట్టుపల్ మండలాల పరిధిలోని తెలుగు బోధిస్తున్న ప్రభుత్వ మోడల్ స్కూల్, కస్తూర్బా పాఠశాలల్లోని తెలుగు ఉపాధ్యాయుల సమావేశాన్ని నాంపల్లి మండలంలోని ముష్టిపల్లి హైస్కూల్లో గెజిటెడ్ హెచ్ఎం మునగాల శ్రీనివాస్ రావు ప్రారంభించి, మాట్లాడారు. తెలుగు భాష బోధించే ఉపాధ్యాయులు అనడంలో ఎలాంటి సందేహం లేదని అన్నారు. విద్యార్థి సర్వతోముఖాభివృద్ధిలో తెలుగు భాష ఎంతో కీలకమని గుర్తు చేశారు. మారుతున్న టెక్నాలజీని గుర్తుంచుకొని బోధనలో కూడా వినూత్న మార్పులు రావాల్సిన అవసరం ఉందని అందుకు కాంప్లెక్స్ సమావేశాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. రాష్ట్రంలో తెలుగు కాంప్లెక్స్ లో ముష్టిపల్లి కాంప్లెక్స్ ను ప్రత్యేక గుర్తింపు తెచ్చే బాధ్యత, మోడల్ కాంప్లెక్స్ గా అవతరించాల్సిన అవసరం దానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ శిక్షణలో పాల్గొంటున్న ప్రతి ఒక్కరిపై గురుతుల బాధ్యత ఉందని అన్నారు. కార్యక్రమంలో ఆర్పీలుగా బి దామోదర చారి, కే కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



# ప్రజా ప్రభుత్వంలో.. ఆడ బిడ్డలకే ప్రాధాన్యం

## -చెరువుగట్టులో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ



**నార్కట్ పల్లి, నవంబర్ 24 ( ప్రజా జ్యోతి ):**

చెరువుగట్టు గ్రామంలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెట్టిన ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో చెరువుగట్టు గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొని మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చెరువుగట్టు దేవస్థానం మాజీ ఛైర్మన్ రేగట్టే రాజశేఖర్ రెడ్డి,మాజీ సర్పంచ్ నేతకాని కృష్ణయ్య,పిఏసియస్ డైరెక్టర్ గడుసు శశిధర్ రెడ్డి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వారాల రమేష్,మండల కాంగ్రెస్ నాయకులు రేగట్టే నర్సింహ రెడ్డి,చీర లింగయ్య,మాజీ వార్డు సభ్యులు,కూకుట్ల ధనమ్మ చంద్రయ్య,కూకుట్ల అనురాధ గణేష్,గంట శేఖర్,కొండేటి వేణు,దేవి రెడ్డి,మధగోని శంకర్,దొడ్డి కుమార్,కూకుట్ల శ్రీకాంత్,కొమ్ము మహేష్ మరియు గ్రామ సెక్రటరీ నన్నూరి రవీందర్ రెడ్డి,సంఘ బంధం ఆఫీసర్స్,సంఘ బంధం లీడర్స్ గ్రామ మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# ఈనెల 29 న సూర్యాపేట లో జరిగే దీక్షా దివాస్‌ను జయప్రదం చేయండి

## బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు, తాటికొండ సీతయ్య



**తుంగతుర్తి నవంబర్ 24 (ప్రజా జ్యోతి):**

ఈనెల 29న సూర్యాపేటలో జరిగే బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని దీక్ష దివస్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాడికొండ సీతయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం చివరి ప్రయత్నం గా తెలంగాణ రాష్ట్ర సమితి వ్యవస్థాపకుడు కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సారధి చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష నవంబర్ 29న దీక్ష దివాస్ ఘనంగా నిర్వహించుకోవాలని అన్నారు. 2009 నవంబర్ 29న తెలంగాణ వచ్చుడో కెసిఆర్ సచ్చుడో అంటు ప్రాణ త్యాగానికి తెగించి దీక్ష చేపట్టి రాష్ట్రాన్ని సాధించిన రోజు అని అన్నారు.కావున తుంగతుర్తి మండలంలోని ప్రతి గ్రామం నుండి బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో తమ వాహనాలపై స్వచ్ఛందంగా తరలి రావాలని అన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సర్పంచుల ను గెలిపించాలని కోరారు. బీసీ వర్గాలకు 42%రిజర్వేషన్ ఇస్తామని చెప్పి మోసం చేసి పాత రిజర్వేషన్ ప్రకారం ఎన్నికలు పెడుతున్న కాంగ్రెస్ పార్టీకి తగిన గుణ పాఠం చెప్పాలన్నారు.ఆరు గ్యారంటీలు అమలు చేయని కాంగ్రెస్ అభ్యర్థులకు ఓట్లుయవద్దని,బిఆర్ఎస్ అభర్థులనే గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్,దొంగరి శ్రీనివాస్,తునికి సాయిలు, మాజీ సర్పంచ్ కొండగడుపుల నాగయ్య, పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ కోర్టు పచ్చదనంతో నిండాలి

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ రెడ్డి

**కోదాడ టౌన్, నవంబర్ 24 (ప్రజా జ్యోతి):**

కోదాడ కోర్టు పచ్చదనంతో కళకళలాడాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు.సోమవారం బార్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం సందర్భంగా స్థానిక కోర్టు ప్రాంగణంలో మామిడి మొక్కలను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. కోర్టు పరిసరాలను పచ్చదనంతో నింపేందుకు న్యాయవాదులు ముందుండాలని పిలుపునిచ్చారు.న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి అసోసియేషన్ కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. నూతన కోర్టు నిర్మాణానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న బిల్లులు విడుదల అయ్యేలా చర్యలు తీసుకున్నామని, నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు కృషి కొనసాగుతుందని చెప్పారు. న్యాయవాదుల వెల్ఫేర్ ఫండ్‌లో వయస్సు, స్టాండింగ్ పరిమితులను తొలగించాలని బార్ కౌన్సిల్‌కు తీర్మానం పంపినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఉయ్యాల నర్సయ్య, సీనియర్ న్యాయవాదులు దేవబత్తిని నాగార్జున రావు, రంజాన్ పాషా, సిలివేరు వెంకటేశ్వర్లు, కె.ఎల్.ఎన్. ప్రసాద్, సాధు శరత్ బాబు, వి. రంగారావు, టీ. హనుమంతరావు, నాళం రాజన్న, రహీం, హేమలత, కోడూరు వెంకటేశ్వరరావు, నవీన్, తాటి మురళి, బండారు రమేష్ బాబు, దొడ్డ శ్రీధర్, బండి వీరభద్రం, ఏ. మల్లిఖార్జున్, బి. దుర్గ, నాగుల్ మీరా, పాషా సీనియర్‌తో పాటు పలువురు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



# భారతమాతను కీర్తించే గేయం 'వందేమాతరం'

## బీజేపి జిల్లా అధ్యక్షులు ఉట్కూరు అశోక్ గౌడ్ సరస్వతీ స్కూల్ విద్యార్థులతో సామూహిక గేయాలాపన



**భూదాన్ పోచంపల్లి, నవంబర్ 24 (ప్రజాజ్యోతి):**

భారత జాతీయ గేయాలలో అగ్రగణ్యమైన వందేమాతరం గేయం శతాబ్దం పూర్తి చేసుకున్న సందర్భంగా భూదాన్ పోచంపల్లి మండలంలో బీజేపీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. దేశభక్తి, ఏకత్వం, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం పట్టణ ప్రజలను ఆకర్షించింది. మండల కేంద్రంలోని సరస్వతి విద్యామందిర్ విద్యార్థులతో పాటు మొత్తం 100 మంది నేతాజీ చౌరస్తాలో ఒకచోట చేరి జాతీయ గేయాన్ని సామూహికంగా ఆలపించారు. చిన్నాపెద్దా తేడా లేకుండా, అందరూ దేశభక్తి గీతాన్ని స్వరపరిచిన ఈ కార్యక్రమం పట్టణమంతా దేశభక్తి వాతావరణాన్ని అలుముకుంది. ఈ సందర్భంగా బీజేపీ భువనగిరి జిల్లా అధ్యక్షులు ఉట్కూరు అశోక్ గౌడ్ మాట్లాడుతూ, "భారతమాతను అత్యంత గొప్పగా కీర్తించే గేయం వందేమాతరం. స్వాతంత్ర్య ఉద్యమంలో ఈ గేయం కోట్లాది భారతీయులకు స్ఫూర్తి నిచ్చింది. దేశభక్తి భావాన్ని నింపిన బంకిమ్ చంద్ర ఛటోపాధ్యాయ్ సేవలు విశిష్టమైనవి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గూడూరు నర్సోత్తమ్ రెడ్డి, మండల శాఖ అధ్యక్షులు మేకల రవీందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు దబ్బికార్ సహేష్, రాష్ట్ర నాయకులు యెన్నం శివ, సురకంటి రంగారెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లెకాడి బసవయ్య, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు చెరుకు వెంకటేష్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మేకల చొక్కా రెడ్డి, జిల్లా చేనేత సెల్ సభ్యులు గంజి బసవలింగం పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు అపన్నహస్తం

**– కాంగ్రెస్ జిల్లా నాయకులు దారెడ్డి వేణుగోపాల్ రెడ్డి**



**భూదాన్ పోచంపల్లి, నవంబర్ 24 (ప్రజాజ్యోతి):**

పేదలు, మధ్యతరగతి కుటుంబాలు అత్యవసర సంక్షోభాలను ఎదుర్కొంటున్న సమయంలో ప్రభుత్వం అందించే సీఎం రిలీఫ్ ఫండ్ వారికి అపన్నహస్తంగా నిలుస్తోందని కాంగ్రెస్ జిల్లా నాయకులు దారెడ్డి వేణుగోపాల్ రెడ్డి అన్నారు. వైద్య చికిత్సలు, అత్యవసర అవసరాలు, కుటుంబ ఆర్థిక బలహీనతల సమయంలో ఈ నిధులు వేలాది మంది జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని ఆయన పేర్కొన్నారు. సోమవారం రోజున భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మున్సిపాలిటీలోని ముక్తపూర్ గ్రామంలో లబ్ధిదారులు దారెడ్డి దామోదర్ రెడ్డి 60,000, సిద్ధగోని సత్తయ్య 28,000, మునుకుంట్ల అండాలు 60,000 చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ కార్యదర్శి మోడేపు అశోక్ గౌడ్, మునుకుంట్ల రఘు, గుండ్ల కుమార్ గౌడ్, గుండ్ల వేణు, సుధాకర్ రెడ్డి, కొండమడుగు రామేశ్వర్, చంద్రయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల ఇంటర్వ్యూ వాయిదా

**– సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్**



**మిర్యాలగూడ, నవంబర్ 24,( ప్రజాజ్యోతి )**

: రేషన్ డీలర్ల ఎంపిక కోసం మంగళవారం(నేడు) జరగనున్న ఇంటర్వ్యూలు వాయిదా వేస్తున్నట్లు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ సోమవారం తెలిపారు. అడవిదేవులపల్లి మండలంలోని బాల్నేపల్లి, మిర్యాలగూడ మండలంలోని చింతపల్లి రేషన్ దుకాణాల నిర్వహణ కోసం డీలర్ల ఎంపిక ప్రక్రియ చేపట్టారు. దీనిలో భాగంగా ఈనెల 22న రాత పరీక్ష నిర్వహించి, 25వ తారీఖున ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు ముందుగా తెలిపినప్పటికీ, ప్రభుత్వం అత్యవసరంగా స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ల ప్రక్రియ ప్రారంభించాలంటూ ఆదేశించడం, పరిపాలన పరమైన అంశాల దృశ్య వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. తదుపరి తేదీని త్వరలో ప్రకటిస్తామన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ

**హాలియా,నవంబర్24(ప్రజా జ్యోతి)**

మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు కి చెందిన కాతోజు పరిపూర్ణాచారి ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాచర్ల జిల్లా రెంటచింతల మండలంలోని పాకర్ల పహాడ్ గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో పరిపూర్ణాచారి మృతి చెందాడు. మృతుడితోపాటు అతని సోదరుడు శ్రీనివాస చారి కి తీవ్ర గాయాలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ గురజాల ప్రభుత్వ ఆసుపత్రికి విచ్చేసి పరిపూర్ణాచారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ప్రభుత్వ వైద్యులతో మాట్లాడి పోస్టుమార్టం త్వరగా చేయించారు. అలాగే ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి చరవాణిలో పరిపూర్ణాచారిమ సభ్యులతో మాట్లాడి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడిన శ్రీనివాస్ చారి ని నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యలతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహర్ మొహినుద్దీన్,కాతోజు ఎల్లయ్య, పొనగంటి సాగరాచారి,ముత్యాల జానయ్య,కిషన్ నాయక్,శివ,శ్రీను, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# కోటి మహిళలను కోటీశ్వరులు చేయాలన్నదే ప్రభుత్వం సంకల్పం

## కోయ్యలగూడెంలో ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీలో మాచర్ల సంతోష్

**చౌటుప్పల్, నవంబర్ 24 (ప్రజా జ్యోతి):**

రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే మహా సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాచర్ల సంతోష్ కుమార్ అన్నారు. సోమవారం చౌటుప్పల్ మండలం కోయ్యలగూడెం గ్రామంలో జరిగిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పంచాయతీ కార్యదర్శి జలంధర్ రెడ్డి, స్థానిక విబికే లతో కలిసి లబ్ధిదారులకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా మాచర్ల సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. మహిళల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాలు వారి జీవితాల్లో భారీ మార్పు తీసుకువస్తున్నాయి అని పేర్కొన్నారు. మహిళలే కుటుంబాల మూలస్తంభం. వారిని ఆర్థికంగా బలపరచడమే అభివృద్ధికి తొలి మెట్టు అని ఆయన అన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి చర్య మహిళల సాధికారతకే దోహదపడుతోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎర్రగుంట వెంకటేష్, రామాలయం చైర్మన్ కొలను మధుసూదన్, గుర్రం రాఘవేంద్ర, గుర్రం సత్తిరెడ్డి, ఏలే మురళి, సురకంటి మోహన్ రెడ్డి, పొట్ట బత్తిని పురుషోత్తం, బొడ్డు రాధా తదితరులు పాల్గొన్నారు.



# మహిళ సంఘాలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం

## శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో



**మునుగోడు, నవంబర్, (ప్రజా జ్యోతి)**

మండల కేంద్రంలోని కిష్టాపురం గ్రామంలో మహిళా స్వయం సహాయక సంఘం సభ్యులు అయినటువంటి అక్కా చెల్లెళ్ళకు ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా గ్రామంలోని ఆడ పడుచులకు ప్రభుత్వం అందించిన నాణ్యమైన చీరలను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు. ,మాజీ జెడ్పిటిసి జాజుల అంజయ్య గౌడ్,మునుకుంట్ల మల్లయ్య. మునుకుంట్ల గోపాల్. ఉమ్మెత్తల కొండయ్య. నందిపాటి మారయ్య. వి ఓ ఏ మనుకుంట్ల నాగేంద్ర. సురిగి పెంటమ్మ. మునుకుంట్ల సత్తమ్మ. సుక్క లక్ష్మమ్మ. మునుకుంట్ల ప్రేమలత. జాజులు అందాలు. తదితరులుపాల్గొన్నారు...

# అయ్యప్ప ఆలయం లో కొనసాగుతున్న మహా అన్నప్రసాద వితరణ

**మిర్యాలగూడ, నవంబర్ 24,( ప్రజాజ్యోతి ):**



మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక అయ్యప్ప స్వామి ఆలయంలో బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతుంది. 34 వ రోజు సోమవారం సుమారు 3,000 మంది స్వాములకు అన్నప్రసాద వితరణ జరిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మాధవి దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని అయ్యప్ప స్వాములకు మండల కాల అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టి నిత్యం సుమారుచేపట్టి నిత్యం సుమారు 3000 మంది స్వాములకు అన్నప్రసాద వితరణచేపడుతున్నారని, ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ రాజకీయాల కంటే ముందే సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా గత 10 సంవత్సరాల నుండి స్వాములకు అన్నదానాలు నిర్వహించడమే గాక, నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో కళ్యాణ లక్ష్మి, హెల్మెట్ల పంపిణీ, మెడికల్ క్యాంపులు, ఈశ్వర బంధం ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారన్నారు.అయ్యప్ప పరమ భక్తుడు అయినటువంటి బిఎల్ఆర్ కుటుంబాన్ని అయ్యప్ప స్వామి ఎల్లవేళలాకరుణాకటాక్షాలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగేలా దీవించాలని అయ్యప్ప స్వామిని మనసారా వేడుకుంటూన్నా మన్నారు.ఈ కార్యక్రమంలో 25 వ వార్డు ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ ముక్కపాటివెంకటేశ్వర రావు, కిరాణా మర్చంట్ అసోసియేషన్ సభ్యులు రాజేందర్, వెంకటేశ్వరరావు, గుడిపాటి నవీన్, గురుస్వాములు నాయుడు, నాగరాజు అశ్వన్ మిత్ర,యశ్వంత్, శ్రీనివాస్ రాథోడ్, మోహన్ రెడ్డి,భాస్కర్ రావు, రవివర్మ,శ్యాంసుందర్ రెడ్డి,బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి

## మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి

**హాలియా,నవంబర్24(ప్రజా జ్యోతి)**

రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.సోమవారం మండలంలోని కొత్తపల్లి చలమారెడ్డిగూడెం గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, రైతులు పండించే ధాన్యాన్ని,చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని తెలిపారు. కొనుగోలు చేసిన మూడు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్,పిడి శేఖర్ రెడ్డి, డైరెక్టర్ రఘుపతి రెడ్డి,అలుగుల బ్రహ్మారెడ్డి,ఉడుతూరు రమణారెడ్డి, కోట



నాగిరెడ్డి,నర్సిరెడ్డి,పల్లె శ్రీనివాస్ రెడ్డి,చింతరెడ్డి ప్రభాకర్ రెడ్డి,అలుగుల చిన వెంకట్ రెడ్డి, మేకల పరమేష్,పాత్ర బోయిన సురేష్,ఉడుతూరి అంజిరెడ్డి, బూడిద విజయ్,బూడిద ఏసు, కృష్ణమాచారి,కనకరాజు కొండలు, జ్యోతి,కట్ల సైదమ్మ,తరి మంగమ్మ, చిత్రం వెంకమ్మ,నీలం లలిత, కనకరాజు దేవకరణ,రావుల రాంబాబు,రావుల శ్రీనివాస్, ఏపిఎం రైతులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం ..ఎమ్మెల్సీ. నెల్లికంటి సత్యం

**మునుగోడు, నవంబర్, 24,(ప్రజా జ్యోతి)**




మునుగోడు మండల కేంద్రంలోని సోమవారం రోజున సిపిఐ కార్యాలయంలో పలు మండలాలకు సంబంధించిన నారాయణపురం మునుగోడు చింతపల్లి కట్టంగూర్ మండలాలకు మంజూరైన ఎనిమిది సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ. సీఎం రిలీఫ్ ఫండ్ తో పాటు రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్య రంగానికి పెద్దపీట వేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కురుమూర్తి శ్రీనివాస్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురుజ రామచంద్రం, బులుగూరి నరసింహ,తీర్పారి వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు బి లాలు , సురిగి చలపతి,సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను,మండల సహాయ కార్యదర్శి మందుల పాండు, ,ఈదులకంటి కైలాస్, దుబ్బ వెంకన్న, వనం వెంకన్న, చిర్రగొని శంకర్,కట్కూరి లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు

# మహిళల శ్రేయస్సే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## మహిళా సాధికారతకు సంక్షేమ పథకాల అమలు వేగవంతం : కొలను శ్రీనివాస్ రెడ్డి

**చౌటుప్పల్, నవంబర్ 24 (ప్రజా జ్యోతి):**

మహిళలను ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన సంకల్పమని అల్లాపురం మాజీ సర్పంచ్ కొలను శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. అల్లాపురం గ్రామంలో సోమవారం నిర్వహించిన ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అర్ద వెంకట్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి రజిత లతో కలిసి లబ్ధిదారులకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే మహా లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోంది. మహిళల ఆర్థిక శక్తివంతం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది" అని తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాల బలోపేతం, ఆర్థిక పథకాల విస్తరణ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ద్వారా గ్రామీణ మహిళలను స్వావలంబులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు. ఇందిరమ్మ స్త్రీ శక్తి కార్యక్రమం గ్రామీణ మహిళల జీవనోపాధిని పెంపొందించ´డంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు . మహిళలు ప్రభుత్వ పథకాలను వినియోగించుకొని కుటుంబ అభ్యున్నతికి, సమాజాభివృద్ధికి దోహదపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొడ్డు జంగయ్య,బోయిని యాదయ్య, యంజాల లింగస్వామి,వీబికే సభ్యులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# ప్రజాప్రభుత్వంలో..ఆడ బిడ్డలకే ప్రాధాన్యం:మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం

**నిడమానూరు,నవంబర్ 24(ప్రజాజ్యోతి):**

ప్రజాప్రభుత్వంలో..ఆడ బిడ్డలకే ప్రాధాన్యమని మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం , డ్వామా పీడీ శేఖర్ రెడ్డి లు అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని వేంపాడు,మార్లగడ్డక్యాంపు,బికేపాహడ్,తుమ్మడం,వల్లభాపురం, వడ్డెరిగూడెం,రేగులగడ్డ,ముప్పారం,వెనిగండ్ల, సూరేపల్లి, గ్రామాల్లో నిర్వహించిన చీరల పంపిణీ కార్యక్రమానికి అర్హత కలిగిన మహిళలకు చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాప్రభుత్వంలో..ఆడ బిడ్డలకే ప్రాధాన్యం తెలిపారు.అదేవిధంగా మహిళా సాధికారతే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించడానికి, కుటుంబ ఆర్థిక శ్రేయస్సును బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది. అందులో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఒక గొప్ప ముందడుగు అని ఆయన తెలిపారు.చీరల పంపిణీ సమయంలో ప్రతి మహిళా లబ్ధిదారుల వివరాలు నమోదు చేసి, భవిష్యత్ సంక్షేమ పథకాలతో అనుసంధానం చేస్తామని తెలిపారు. ఇది మహిళలకు మరిన్ని పథకాల ప్రయోజనాలు అందేలా చేస్తుందని ఆయన అన్నారు.ఇందిరమ్మ చీరలు తెలంగాణ సంస్కృతికి చిహ్నమని, ఈ కార్యక్రమం ద్వారా మహిళల గౌరవం, సాంస్కృతిక గుర్తింపు మరింత వెలుగులోకి వస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జంగాల కృష్ణయ్య,మాజీ జెడ్పీటిసి రామేశ్వరి మట్టారెడ్డి ,వర్కింగ్ ప్రెసిడెంట్ కొండా శ్రీనివాస్ రెడ్డి ,ఏపిఎం నరహరి ,మాజీ సర్పంచ్ నర్సింగ్






విజయ్ కుమార్ గౌడ్, కోండా శ్రీనివాస్ రెడ్డి, ముంగిశిమారయ్య,మాజీ సర్పంచ్ లపోరం అధ్యక్షుడు పోలే డేవిడ్,జైపాల్ రెడ్డి,చెరక శ్రీను, శ్రీను,రాము,సిరసాల గిరి,జానీపాష, కృష్ణయ్య,మేరెడ్డి వెంకట్ రెడ్డి, మెరుగు శ్రీనివాస్, మోసాల శ్రీను, ఏపిఎం నరహరి,వెంకటరమణ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు,స్థానిక ప్రజాప్రతినిధులు,సిసిలు చారీ,సంఘమని ,బారెడ్డి అనుషారెడ్డి,మ ంగమ్మ,వివోలు, మహిళలు , తదితరులు,మహిళలు పాల్గొన్నారు.

# గ్రామ కంఠం భూమి పై అక్రమ కబ్జా - కలెక్టర్ కు ఫిర్యాదు



**గుండాల, నవంబర్ 24 (ప్రజా జ్యోతి):**

గుండాల మండలంలోని అంబాల గ్రామంలోని ఎస్సీ కాలనీలో, ఎల్లమ్మ గుడి ఎదురుగా ఉన్న గ్రామ కంఠం భూమిని అదే గ్రామానికి చెందిన కట్కూరి భాష అనే వ్యక్తి అక్రమంగా కబ్జా చేశారు. ఇల్లు నిర్మాణం కోసం ముగ్గు కూడా పోశాడు గ్రామ పెద్దలు అతన్ని కూర్చోబెట్టి మాట్లాడినప్పటికీ వినకపోవడంతో, ఈ విషయాన్ని ప్రభుత్వ అధికారికంగా తీసుకెళ్లారు. యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు అంబాల కరుణాకర్, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ డేలో ఫిర్యాదు సమర్పించారు. అక్రమ కబ్జాను వెంటనే తొలగించి, గ్రామ కంఠం భూమిని తిరిగి గ్రామ సంపత్తిగా నిలుపుచేయాలని కలెక్టర్‌ను కోరారు.

# ఘనంగా మాజీ జెడ్పీటిసి సలహాదారు పసునూరి యుగేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కొండ మల్లేపల్లి,నవంబర్ 24,(ప్రజాజ్యోతి):**

మాజీ జెడ్పీటిసి సలహాదారు పసునూరి యుగేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక హైదరాబాదు రోడ్డులో గల శ్రీ వెంకటేశ్వర మొబైల్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దుకాణ నిర్వాహకులు కూన భానుచందర్ మరియు మిత్రబృందం పాల్గొని కేక్ కట్ చేసి, శాలువాతో సన్మానిస్తూ పూలమాలతో ఘనంగా అభినందించారు.యుగేందర్ రెడ్డి ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని, ఆయురారోగ్యాలతో చిరకాలం ఉండాలని పాల్గొన్న వారు ఆకాంక్షించారు.

# మహిళా శక్తికి ప్రతీకగా 'ఇందిరమ్మ శక్తి' చీరల పంపిణీ

## - ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి, నవంబర్ 24 (ప్రజా జ్యోతి):**

మహిళల సాధికారతకు చిహ్నంగా నిలిచే 'ఇందిరమ్మ శక్తి' చీరల పంపిణీ కార్యక్రమం భూదాన్ పోచంపల్లి మండలం జూలూర్ గ్రామంలోని శుభం గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మహిళల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన "మహిళా శక్తికి ప్రతీకగా 'ఇందిరమ్మ శక్తి' చీరల పంపిణీని చేపట్టాం. మహిళలే ప్రతి కుటుంబానికి మూలస్తంభం. వారిని ఆర్థికంగా బలపరచడమే సమాజ అభివృద్ధికి తొలి అడుగు" అని అన్నారు. ప్రభుత్వం మహిళలను స్వయం సమృద్ధి దిశగా నడిపించేందుకు పలు కార్యక్రమాలు ప్రవేశపెట్టిందని, అవి మహిళల జీవనశైలిలో మార్పును తీసుకువస్తున్నాయని వివరించారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు అమలవుతున్న పథకాలన్నీ సానుకూల ఫలితాలనే ఇస్తున్నాయని



అన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి చర్య మహిళల అభ్యున్నతికే దోహదపడుతోంది. మహిళ ఎదిగితే కుటుంబం ఎదుగుతుందిబీ కుటుంబం ఎదిగితే గ్రామం అభివృద్ధి చెందుతుంది" అని అన్నారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అలాగే పట్టణ కేంద్రంలో ఇంద్రిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పీడీ నాగిరెడ్డి, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, ఏపీఎం తవుర్యా నాయక్ తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీఓ ఆర్.భాస్కర్, మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ముద్దం పారిజాత, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, తడక వెంకటేష్, పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి, సామ మధుసూదన్ రెడ్డి, మర్రి నర్సింహారెడ్డి, ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, కాసుల అంజయ్య, దాసరి నర్సింహ, కాంగ్రెస్ నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వాడపల్లి ఎస్ ఐ ని సన్మానించిన గణేష్ పాడు గ్రామస్తులు

దామరచర్ల, నవంబర్ 24,( ప్రజాజ్యోతి ): సమస్య పరిష్కరించిన వాడపల్లి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి సోమవారం మండలంలోని గణేష్ పహాడ్ గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. గణేష్ పాడు గ్రామానికి వెళ్లాలంటే అదానీ సిమెంట్ ఫ్యాక్టరీక్వారీ పక్కనుండే దారి వుంది. ఈ దారి వెంట వెళ్తుంటే ఫ్యాక్టరీకి చెందిన భారీ వాహనాల రాకపోకల వల్ల అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ముఖ్యంగా రాత్రి సమయంలో మరి ఇబ్బందికరంగా ఉందంటూ ఎస్ఐకి గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో స్పందించిన ఎస్సై ఆ రహదారిలో 24 గంటల పాటు సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేసి ఇలాంటి ప్రమాదానికి చోటు లేకుండా ఏర్పాట్లు చేయడంతో హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు సోమవారం ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, ఏఎస్ఐ నాగిరెడ్డి లను పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తేజావత్ వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది మధు,సంతోష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య సిబ్బంది సేవలకు ప్రశంసలు

**నాగార్జునసాగర్ నవంబర్ 24 ప్రజా జ్యోతి**

?నందికొండ మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య సిబ్బంది అందిస్తున్న సేవలకు పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు,
సోమవారం నాగార్జునసాగర్ నందికొండ మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది పనితీరుపై స్థానికులు,హర్షం వ్యక్తం చేస్తున్నారు.?పారిశుద్ధ్య సిబ్బంది అంటే కేవలం చెత్తను తీయడం మాత్రమే కాకుండా,ప్రజల ఆరోగ్య రక్షణలో కీలక పాత్ర పోషించడంలో నందికొండ మున్సిపల్ సిబ్బంది కృషి మరువలేనిది,తెల్లవారుజా మునే విధుల్లోకి వచ్చి,చలిని,ఎండను లెక్కచేయకుండా సమయపాలన పాటిస్తూ.?మున్సిపల్ అధికారుల పర్యవేక్షణలో పారిశుద్ధ్య కార్యక్రమాలు క్రమబద్ధంగా నిర్వహిస్తున్నారు,ఇంటింటి నుంచి తడి,పొడి చెత్తను వేరు చేస్తూ సేకరించడంలో సిబ్బంది చూపుతున్న శ్రద్ధ అభినందనీయం.అని పలువురు పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తున్న మున్సిపల్ సిబ్బంది హిల్ కాలనీ పైలన్ కాలనీలలో ప్రజలు పారిశుద్ధ్య సమస్యలపై ఫిర్యాదు చేసిన వెంటనే సిబ్బంది సమస్యలు పరిష్కరిస్తున్నారు,మున్సిపల్ సిబ్బంది సేవల పైన ప్రజలు ప్రశంసల జల్లుల కురిపిస్తున్నారు.

కాలనీ వాసుల ఫిర్యాదు పై వెంటనే స్పందిచాం

బాలాజీ నాయక్ కార్యాలయ సిబంది

పైలాన్ కాలనీలో పారిశుద్ధ్య సమస్యపై కాలనీవాసులు మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేయగా సిబ్బందితో హుటా హుటిన వెళ్లి సమస్యని పరిష్కరించామని బాలాజీ నాయక్ తెలిపారు,



# శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి హుండీ లెక్కింపు

యాదగిరిగుట్ట నవంబర్ 24(ప్రజా జ్యోతి):యాదగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి టెంపుల్ హుండి లెక్కింపు కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించారు. దాదాపు నాలుగు కోట్లకు పైగా ఇండియన్ కరెన్సీ తో పాటు వివిధ దేశాల కరెన్సీలు బంగారు వెండి ఆభరణాలు సైతం స్వామివారి కానుకల్లో లభించాయన్నారు.

హుండీ ఆదాయ వివరాలు

మొత్తం నగదు





రూ 4,80,77,919-00

(నాలుగు కోట్ల ఎనభై లక్షల డేబై ఏడు వేల తొమ్మిది వందల పంతొమ్మిది రూపాయలు మాత్రమే)

బంగారం %డ% వెండి విరాళం వివరాలు

మిశ్రమ బంగారం: 000-177-000 గ్రాములు.

మిశ్రమ వెండి: 9 కిలోలు 700 గ్రాములు.

విదేశీ కరెన్సీ విరాళం దేశాల వారిగా వివరాలు

అమెరికా %-% 2014 డాలర్లు.

ఇంగ్లాండ్ %-%65 పౌండ్లు.

సౌదీ అరేబియా %-% 61 రియాల్.

ఒమన్ %-% 2 రియాల్ .

మలేసియా %-% 51 రింగ్గిట్స్.

యూరో %-% 15 యూరోలు.

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ - 970.

కెనడా %-% 1245 డాలర్ .

న్యూజీలాండ్ - 95,

ఆస్ట్రియా%-75 ,

సింగపూర్ %- 41,

క్వేట్ -2 1/4 ,

కుటార్ %- 318,

మెక్సికో %- 20,

చైనా %- 20,

నేపాల్ %- 5,

పోలండ్%- 70,

థాయిలాండ్ %- 40 ,

శ్రీలంక %- 10 ,

బుటాన్%- 1

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంహుండీ లెక్కింపు కార్యక్రమంలో అనువంశిక ధర్మకర్త బి నర్సింహ మూర్తి, ఫౌండర్ ఫ్యామిలీ ట్రస్ట్ , ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెంకట్రావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ భాస్కర శర్మ, ఏఈఓ జి రఘు, జి కృష్ణ ,శంకర్ నాయక్. ఏవో నవీన్ శర్మ , పోలీస్ సిబ్బంది, నాయి బ్రాహ్మణ సిబ్బంది, ఆలయ ఉద్యోగులు, సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ ఎమ్మెల్యేను కలిసిన నూతన డిసిసి అధ్యక్షుడు



**హాలియా,నవంబర్24(ప్రజా జ్యోతి)**

నల్లగొండ జిల్లా డిసిసి అధ్యక్షుడు గా నియమితులైన పున్న కైలాష్ నేత సోమవారం నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి వి హైదరాబాద్ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి ఆయనకు అభినందనలు తెలిపారు.పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేసేందుకు కృషి చేయాలని ప్రజలతో మమేకమై పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నియోజకవర్గ పరిధిలో తన వంతు కృషి చేస్తానని.చెప్పారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.

# బీజేపీ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలి

## ప్రజా వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం

## డిసెంబర్ 26న సీపీఐ 100 సంవత్సరాల వేడుక బహిరంగ సభను విజయవంతం చేయాలి

## సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 24(ప్రజాజ్యోతి):**

అనేక హామీలతో కేంద్రంలో మూడోసారి ముచ్చటగా అదికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం,ప్రదాని మోదీ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తున్నాడని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ అన్నారు.ఈ నెల 26న ఖమ్మంలో జరిగే సీపీఐ 100సంవత్సరాల ఆవిర్భావ వేడుక బహిరంగసభను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం పట్టణంలో నిర్వహించిన ప్రచారజాతలో ఆమె పాల్గొని మాట్లాడారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు యువతకు 2కోట్ల ఉద్యోగాలు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.77 సంవత్సరాల పెట్టుబడిదారి ఆర్థిక విధానాల వల్ల 83శాతం 5వ తరగతి మాత్రమే చదవుకున్నారని వారికి స్థానిక పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు.దేశంలో నిరుద్యోగ సమస్య పరిస్కారం



కావాలంటే గ్రామాల్లో నూతన పరిశ్రమలు స్థాపించాలని ఆ పరిశ్రమల్లో అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించి గ్రామీణ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. సోలార్ విద్యుత్ ద్వారా గౌడౌన్స్ ఏర్పాటు చేసి మిర్చి, పత్తి పంటలను ఎక్కువ రోజులు కాపాడుకునే అవకాశం కల్పించాలన్నారు. కార్మికులు పోరాడి



సాధించుకున్న 29చట్టాలను తుంగలో తోక్కి నాలుగు లేబర్ కోడ్లుగా కుదించి అమలు చేయడాన్ని కార్మికులంతా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ఇటీవల బిహార్ ఎన్నికల్లో వలసలు పోయిన వారిని బీహార్ ప్రజలు కాదనే ఓటరు జాబితా నుంచి తొలగించి వారికి నచ్చిన వారికి ఓట్లు ఇచ్చి గెలిచిందన్నారు. కార్మికలోకం పెద్ద ఎత్తున కోడ్లపై ఉద్యమిస్తున్నా 8గంటల పని విదానం కాకుండా 10, 12 గంటల పని విధానం తీసుకురావడం, సమ్మె హక్కు లేకుండా చేశాడన్నారు. మోదీ అవలంభిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను వెనక్కు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే సీపీఐ 100 సంవత్సరాల వేడుక బహిరంగ సభకు కార్మికులు, కర్షకులు, రైతులు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గోని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలి ఉల్లా ఖాద్రి, రైతు సంఘం రాష్ట్ర కోశాధికారి డిజి నరేంద్ర ప్రసాద్, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ధూళిపాల ధనంజయ నాయుడు, కొప్పో సూర్యనారాయణ, ఉస్తేల సృజన, జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, బొమ్మగాని శ్రీనివాస్, దంతాల రాంబాబు, చామల అశోక్ కుమార్, ఖమ్మంపాటి రాము, చిలక రాజు శ్రీను, మహిళా నాయకురాలు అనంతుల మల్లేశ్వరి, దేవర మల్లేశ్వరి, ఉప్పునూతల కోటమ్మ, దంతాల పద్మ రేఖ, దేశ గాని హేమలత, దీకొండ శ్రీనివాస్, రేగటి లింగయ్య, పెంద్ర కృష్ణ, ఏడెల్లి శ్రీకాంత్, బూర సైదులు, కప్పల రాము వాడపల్లి వెంకన్నలు తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల భీమా పెంపు పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా అదనపు కలెక్టర్



**సూర్యాపేట కలెక్టరేట్,నవంబర్ 24(ప్రజాజ్యోతి)**

:భవన,ఇతర నిర్మాణ రంగాలకు చెందిన( అవ్యవస్థీకృత రంగం )కార్మికులు సంక్షేమం కొరకు ప్రమాదవశాత్తు ఏమైనా జరిగితే ప్రభుత్వం లేబర్ ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశం పెట్టిందని అట్టి పథకాన్ని జిల్లాలోని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ కోరారు.భవన నిర్మాణ కార్మికులు చాలా ఎత్తు లో పనిచేస్తారని ప్రమాదవశాత్తు అనుకోని సంఘటన జరిగి మరణిస్తే 10 లక్షలు,శాశ్వత అంగ వైకల్యం 6 లక్షలు,పాక్షిక అంగ వైకల్యం 4 లక్షలు,సహజ మరణానికి 2 లక్షల రూపాయలు ప్రభుత్వం కార్మిక భీమా పథకం ద్వారా ఆర్థిక సహాయం చేస్తున్నందున అవ్యవస్థీకృత రంగానికి చెందిన కార్మికులు అందరు లేబర్ ఇన్సూరెన్స్ లో రిజిస్ట్రీ చేసుకొనేలా అధికారులు అవగాహన కల్పించాలని ఇప్పటికే జిల్లాలో 1,35,885 మంది కార్మిక భీమా లో రిజిస్ట్రీ అయి ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణుమాధవ్,డి ఆర్ డి ఓ వివి అప్పారావు,హౌసింగ్ పిడి సిద్ధార్థ,అసిస్టెంట్ లేబర్ కమిషనర్ అరుణ,డీ ఏ ఓ శ్రీధర్ రెడ్డి డి డబ్ల్యూ ఓ నరసింహారావు,వెల్ఫేర్ అధికారులు శంకర్,దయానందరాణి,నరసింహారావు,శ్రీనివాస్ నాయక్,డిఇఓ అశోక్,డి ఐ ఈ ఓ భాను నాయక్, డిఎంహెచ్వో వెంకటరమణ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించే దిశగా పోలీస్ గ్రీవెన్స్ డే

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**సోమవారం గ్రీవెన్స్ లో పలు ఫిర్యాదులను పరిశీలించి ఎస్పి**

నల్గొండ నవంబర్ 24 (ప్రజా జ్యోతి)

ప్రజా సమస్యలను తక్షణ పరిష్కరించే విధంగా కృషి చేయడమే లక్ష్యంగా ప్రతి సోమవారం పోలీస్ గ్రీవెన్స్ డే నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజల సౌకర్యార్థం జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ డే నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 33 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఫిర్యాదుదారులతో మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై వేగంగా స్పందించి పోలీసు సేవలు అందజేయాలని అధికారులకు యస్పి సూచించారు. ప్రతి ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని, ప్రజల యొక్క ఫిర్యాదులను స్వీకరించడానికి జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రత్యేక విభాగం పని చేస్తున్నదని, ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.



# సర్పంచ్ ఎన్నికలో బీసీలపై కాంగ్రెస్ కపట ప్రేమ

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 24 (ప్రజాజ్యోతి):**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై జిల్లాల వారీగా నోటిఫికేషన్లు జారీ అయ్యాయి.జీవో నం.46 ప్రకారం 50% రిజర్వేషన్లతో స్థానాలు ఖరారు చేస్తూ ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది.ఇందులో ఎస్సీ,ఎస్టి ల పంచాయతీలు యథాతథంగా ఉండగ,22% రిజర్వేషన్ మాత్రమే అమలు చేస్తుండటంతో పలుచోట్ల బీసీ రిజర్వేషన్లకు మాత్రమే అన్యాయం జరిగిందని బీసీలకు 46 శాతం రిజర్వేషన్ ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం 22 శాతం ఇచ్చి పబ్బం గడుపుకుంటుందని స్థానిక సంస్థల్లో ఎస్సీ ఎస్టీ బీసీలకు సముచిత న్యాయం కలిపించకుంటే బీసీ రాజ్యాధికార పార్టీ పక్షాన రాష్ట్రవ్యాప్తంగా పోరాటానికి సిద్ధపడతామని బిఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వాలు రెండు కూడా బీసీలపై మాయ మాటలు చెప్పి మోసం చేస్తున్నాయని 46% రిజర్వేషన్ అమలు చేయకుంటే బీసీలు చూస్తూ ఊరుకోరని బీసీలంతా ఏకమైతే రాజ్యాధికారం బీసీల దేనని ఈ విషయాన్ని పెత్తందారులు బడా నాయకులు గుర్తుంచుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్,రాజ్యాధికార పార్టీ నాయకులు ఆవుల అంజయ్య యాదవ్,వల్లాల సైదులు యాదవ్ పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు

## అక్షరం ఆరోగ్యం ఆర్థికంతో స్వేరోస్ నెట్ వర్క్ ముందడుగు





**కోదాడ టౌన్, నవంబర్ 23 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణ పరిధిలో, నియోజకవర్గ స్థాయిలో ఆదివారం డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదినం సందర్భంగా స్వేరోస్ ప్రతిజ్ఞ దివాస్ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. పట్టణ కేంద్రంలో ప్రతిజ్ఞ దివాస్ లో భాగంగా మండల అధ్యక్షులు పాముల రాకేష్ అధ్యక్షతన రంగా థియేటర్ చౌరస్తాలో బాణాసంచా కాల్చి కేక్ కటింగ్ చేయడం జరిగింది. అదేవిధంగా పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి అనాథలకు అన్నదానం, శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల ఆశ్రమంలో, ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెడపకు రవికుమార్ స్వేరో, మాతంగి ఏసుబాబు, కొండపల్లి శ్రీకాంత్, మోహన్ కుమార్, పాముల శంబయ, పైడిపల్లి సాగర్, పాముల వెంకన్న, జ్యోతిరాణి, కాంపాటి వీరస్వామి, పాల్గొనడం జరిగింది.

# కస్తాల గ్రామంలో చీరల పంపిణీ కార్యక్రమం

చండూరు నవంబర్ 23(ప్రజా జ్యోతి)

నల్గొండ జిల్లా చండూరు మండలం కస్తాల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలనలో భాగంగా ఇందిరా మహిళా శక్తి ప్రోగ్రాం ద్వారా మహిళలకు చీరల పంపిణీ చేసిన సందర్భం ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ నాతాల వనజ విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు గుండమల్ల నర్సింహ సేవాదళ్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు మేకల సాగర్ రెడ్డి, ఎఫ్ ఎస్ సి ఎస్ డైరెక్టర్ కట్ట బిక్షం,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు పంగా రామకృష్ణ, సేవాదళ్ మునుగోడు నియోజకవర్గ ఉపాధ్యక్షులు దోనాల శ్రీనివాసరెడ్డి, కస్తాల 9వ వార్డు మెంబర్ జాల రవీందర్ రెడ్డి చండూరు మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గంటే కంపు అశోక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గంటె కంపు కిరణ్ కుమార్ గ్రామ మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ధైర్యం, త్యాగనిరతిలో చత్రపతి యువతకు ఆదర్శప్రాయుడు - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్





## శివాజీ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ

**మిర్యాలగూడ,నవంబర్ 23,( ప్రజాజ్యోతి ):**

హిందూ స్వరాజ్య స్థాపన కోసం చత్రపతి శివాజీ మహారాజ్ చూపిన ధైర్య సాహసాలు,త్యాగనిరతి నేటి యువతకు ఎంతో ఆదర్శప్రాయం, స్ఫూర్తిదాయకమని, శివాజీ ఆశయాలకు అనుగుణంగా యువత ముందుకు సాగాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ ) అన్నారు. మిర్యాలగూడ లోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలో సాగర్ రోడ్ లో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటు కోసం భూమి పూజ,శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన హిందూ వాహిని సభ్యుల తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కష్టతర పరిస్థితుల్లో ఉన్న సమయంలోఅచంచలమైన భక్తి విశ్వాసాలతో ప్రజలను ఏక తాటిపైకి తీసుకువచ్చి దేశ ఐక్యతను కాపాడేందుకు ప్రయత్నం చేసిన శివాజీ మహారాజ్ గొప్పతనాన్ని గుర్తు చేశారు. ధర్మం కోసం, దేశం కోసం మనమందరంరాజకీయాల కతీతంగా అభివృద్ధి కోసం ముందుకు రావాలనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని సభ్యులు, బిజెపి నాయకుడు రేపాల పురుషోత్తం రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, సామాజికవేత్త ప్రముఖ రైస్ మిల్లర్ గుడిపాటి నవీన్, బెజ్జం సాయి, గాలం వెంకన్న యాదవ్, తదితరులు ఉన్నారు.

# మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

### మాజీ మార్కెట్ చైర్మన్ తూముల భుజంగరావు



**పెన్‌పహాడ్, నవంబర్ 23(ప్రజా జ్యోతి):**

కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే తమ ధ్యేయమని మాజీ మార్కెట్ చైర్మన్ తూముల భుజంగరావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ధర్మపురం, మేఘ్యు తండా గ్రామ పంచాయతీ ఆవరణలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మహిళల సంక్షేమమే ప్రధాన ఎజెండాగా పని చేస్తోంది. ఉచిత బస్సు సౌకర్యం, నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ, ఇందిరా మహిళాశక్తి పథకం కింద మహమ్మదాపురం గ్రామంలో వన్ మెగావాట్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు వంటి కార్యక్రమాల ద్వారా మహిళలు ఆర్థికంగా బలోపేతం అవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంజయ్, గ్రామ శాఖ అధ్యక్షులు బొల్లి కొండ మనోహర్, గుండు వెంకన్న, ముక్కెర్ల లెనిన్, పిట్టల రామకృష్ణ, బోడిశెట్టి సైదులు,నెమ్మది లింగయ్య, వెంకటేశ్వర్లు, ముఖ్యర వెంకన్న, మహిళా అధ్యక్షురాలు దొంగరి రేణుక, బుక్ కీపర్ నిమ్మల సునీత, వెంకటలక్ష్మి, సుజాత,పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆరుగురు పేకాట రాయుళ్ల పట్టివేత

**మిర్యాలగూడ, నవంబర్ 23,( ప్రజాజ్యోతి )**

: మిర్యాలగూడ పట్టణంలోని గణేష్ నగర్ లో ఓ ఇంటి వద్ద పేకాట ఆడుతున్న ఆరుగురు పేకాటరాయుళ్లను ఆదివారం రూరల్ పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం కొందరు వ్యక్తులు గుట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి ఆరుగురు నిందితులను పట్టుకొని వారి వద్ద 3,800 నగదు, ఒక కారు, ఆటో, బైకు, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# క్రీడల వల్ల విద్యా ఉపాధి అవకాశాలు మెరుగు...

### - ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

**హాలియా,నవంబర్23(ప్రజా జ్యోతి)**

విద్యార్థులకు క్రీడలతో విద్య ఉపాధి అవకాశాలు మెరుగు పరచడానికి ఉపయోగపడతాయని ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. ఆదివారం హాలియా పట్టణంలోని టైమ్స్ పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 69 వ రాష్ట్రస్థాయి నెట్ బాల్ టోర్నమెంట్ లో గెలుపొందిన క్రీడాకారుల బహుమతుల ప్రధానోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ హాజరై క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలతో విద్య ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని అన్నారు. క్రీడలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు చక్కటి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని క్రీడాకొటలో ఉద్యోగ అవకాశాలు సాధించవచ్చు అని






తెలిపారు. క్రీడలతో శారీరక మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని అన్నారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమని రెండిటిని క్రీడా స్ఫూర్తితో తీసుకోవాలని సూచించారు. రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు నిర్వహించిన పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేశారు. బాలుర విభాగంలో మొదటి బహుమతి ఖమ్మం,ద్వితీయ బహుమతి నల్లగొండ తృతీయ బహుమతి మహబూబ్ నగర్ బాలికల విభాగంలో మొదటి బహుమతి నల్లగొండ,ద్వితీయ బహుమతి ఖమ్మం,తృతీయ బహుమతి హైదరాబాద్ జట్లకు అందజేశారు. కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ జిల్లా సెక్రటరీ జి. విమల, అబ్జర్వర్ కృష్ణ,కన్వీనర్ రమణ, ఫిజికల్ డైరెక్టర్లు వెంకట్రామిరెడ్డి, ప్రసాద్,ఎల్లయ్య కరస్పాండెంట్ మంద నరేందర్ రెడ్డి,కోటిరెడ్డి క్రీడాకారులు పాల్గొన్నారు.



# ఊరూరా ఇందిరమ్మ చీరల పంపిణీ



హాలియా,నవంబర్23(ప్రజా జ్యోతి)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా శక్తి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నల్లగొండ జిల్లా అనుముల మండల పరిధిలోని కొత్తపల్లి హజారి గూడెం గ్రామాలలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో మహిళలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ చీరలను అందజేశారు. కార్యక్రమంలో అలుగుల బ్రహ్మానంద రెడ్డి,ఉడుతూరి భాస్కర్ రెడ్డి,పీఏసీఏం లక్ష్మీనారాయణ, సమభావన సంఘం సభ్యులు మాసమ్మ,ఉడుతూరి జయమ్మ, తరి మంగమ్మ,లలిత,ప్రవంతి, వెంకటమ్మ,చిన్న ముత్యాలమ్మ, ఎల్లమ్మ,అనుపమ,అశ్విని,పంగా కలమ్మ,పిల్లి వెంకటమ్మ,సహకార సంఘం డైరెక్టర్ గుంటక ధనలక్ష్మి, వెంకట్ రెడ్డి,కుంటి గొర్ల శ్రీనివాస్, బాసిరెడ్డి వెంకట్ రెడ్డి, నాగేల్ల శ్రీనివాస్ రెడ్డి,ఓబులేని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్.సి.సి 78వ ఆవిర్భావ దినోత్సవ ర్యాలీ

**ఆకట్టుకున్న విద్యార్థుల అవగాహన ప్రదర్శనలు**

నాగార్జునసాగర్ నవంబర్ 23 ప్రజా జ్యోతి

నాగార్జునసాగర్‌లో ఘనంగా ఎన్‌సీసీ 78వ ఆవిర్భావ దినోత్సవ ర్యాలీ నిర్వహించారు ఆదివారం నాగార్జునసాగర్ మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రవికుమార్



అధ్యక్షతన 78వ ఎన్.సి.సి ఆవిర్భవ దినోత్సవని అత్యంత వైభవంగా నిర్వహించారు,ముందుగా వన్, టూ,ఎన్.సి.సి విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు.?పాఠశాల ఆవరణ లో ర్యాలీ వేడుకలను నిర్వహించారు, విద్యార్థులు పూర్తి యూనిఫాంతో,అత్యంత క్రమశిక్షణతో చేసిన విద్యార్థుల ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి,విద్యార్థులు చేతుల్లో జాతీయ జెండాలు పట్టుకుని ప్లాకార్డులు,పలికారు,ఈ సందర్భంగా మున్సిపల్ రవికుమార్ మాట్లాడుతూ 78 ఏళ్లుగా దేశ రక్షణలోనూ,ప్రకృతి వైపరీత్యాల సమయంలోనూ ఎన్‌సీసీ క్యాడెట్లు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమ న్నారు.విద్యార్థి దశ నుండే క్రమశిక్షణ, దేశభక్తి,సేవాభావాన్ని అలవర్చుకోవడానికి ఎన్‌సీసీ ఒక అద్భుతమైన వేదిక అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో,ఏ.టి.పి సంతోష్,ఎన్ సి సి అధికారులు,వెంకటేష్ గణేష్ మరియు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# భారత 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణం..

**కొత్త సీజేఐకి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రధాని నరేంద్ర మోదీ**

**2027 ఫిబ్రవరి 9 వరకు పదవిలో కొనసాగనున్న జస్టిస్ సూర్యకాంత్**

**పలువురు కేంద్ర మంత్రులు, విదేశీ న్యాయమూర్తులు హాజరు**

హైదరాబాద

భారత 53వ ప్రధాన న్యాయమూర్తిగా (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, జస్టిస్ సూర్యకాంత్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన పదవీకాలం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు తన సోషల్ మీడియా ఖాతా 'ఎక్స్' లో పేర్కొన్నారు.అనేక చారిత్రాత్మక తీర్పుల్లో భాగస్వామి అయిన జస్టిస్ సూర్యకాంత్, ఇటీవలి సంప్రదాయానికి భిన్నంగా దైవసాక్షిగా హిందీలో ప్రమాణం చేయడం విశేషం. ఈ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, కేంద్ర మంత్రులు, హర్యానా ముఖ్యమంత్రి నా యిబ్ సింగ్ సైనీ హాజరయ్యారు. వీరితో పాటు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, భూటాన్, కెన్యా, మలేషియా, బ్రెజిల్, మారిషస్, నేపాల్, శ్రీలంక దేశాల ప్రధాన న్యాయమూర్తులు, ఇతర న్యాయమూర్తులు కూడా పాల్గొన్నారు.జస్టిస్ సూర్యకాంత్ సుమారు 14 నెలల పాటు ఈ పదవిలో కొనసాగుతారు. ఆయన 2027 ఫిబ్రవరి 9న పదవీ విరమణ చేస్తారు. జస్టిస్ సూర్యకాంత్ పేరును జస్టిస్ భూషణ్ ఆర్ గవాయ్ సిఫార్సు చేయగా, అక్టోబర్ 30న కేంద్ర ప్రభుత్వం ఆయన నియామకానికి ఆమోదం తెలిపింది. 1962 ఫిబ్రవరి 10న హర్యా నాలో జన్మించిన జస్టిస్ సూర్యకాంత్, 1984లో న్యాయవాద వృత్తిని ప్రారం భించారు. 2000వ సంవత్సరంలో హర్యానాకు అత్యంత పిన్న వయస్కుడైన అడ్వకేట్ జనరల్‌గా నియమితులయ్యారు. అనంతరం పంజాబ్-హర్యానా హైకోర్టు న్యాయమూర్తిగా, హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసి, 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. ఆయన జాతీయ న్యాయ సేవల అథారిటీ (నల్సా)లో కూడా కీలక సేవలు అందించారు.

# నగరంలో సీపీ సజ్జనార్ ఆకస్మిక తనిఖీలు..

**పోలీసులకు కీలక ఆదేశాలు**

హైదరాబాద్,

: నగరంలో రాత్రివేళల్లో పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేస్తున్నామని హైదరాబాద్ సీపీ సజ్జనార్ వ్యాఖ్యానించారు. క్షేత్రస్థాయిలో పోలీసు సిబ్బంది ఎలా స్పందిస్తున్నారనే విషయాన్ని తాను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు ఆకస్మిక పర్యటనలు చేస్తున్నానని పేర్కొన్నారు. పీపుల్ వెల్ఫేర్ పోలీసింగ్‌లో భాగంగా చేపడుతున్న ఈ పర్యటనలు పోలీసు సిబ్బంది బాధ్యతా భావాన్ని పెంపొందించడమే కాకుండా, మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తాయని చెప్పుకొచ్చారు సీపీ సజ్జనార్. నిన్న(ఆదివారం) అర్ధరాత్రి సౌత్ వెస్ట్ జోన్‌లో సీపీ సజ్జనార్ ఆకస్మిక పర్యటన చేశారు. రాత్రి 12:00 గంటల నుంచి 3:00 గంటల వరకు లంగర్‌హౌస్, టోలిచౌకి పోలీస్ స్టేషన్ల పరిధిలోని రహదారులు, కీలక ప్రాంతాలు, సున్నితమైన పాయింట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. సైరన్, ఎలాంటి ఆర్భాటం లేకుండా ఆ వాహనంలోనే లంగర్ హౌజ్ పీఎస్ పరిధిలోని ఎండీ లైన్స్, ఆశాం నగర్, డిఫెన్స్ కాలనీల్లోని రౌడీ షీటర్ల ఇళ్లకు నేరుగా వెళ్లారు. ఇంట్లోనే ఉన్న రౌడీ షీటర్లను నిద్రలేపి వారి నేర చరిత్ర, ప్రస్తుత జీవనశైలి, ఉపాధి పరిస్థితులు, సామాజిక వ్యవహార ధోరణులపై ఆరా తీశారు. మళ్లీ నేరాల వైపు అడుగులు వేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నేర ప్రవృత్తి వీడి సన్మార్గంలోకి రావాలని హితవు పలికారు సీపీ సజ్జనార్.

# ప్రభుత్వ చేతకానితనంతో రూ.3000 కోట్లు ఆగిపోయాయి

**రెండేళ్లుగా ఒక్క కొత్త పెన్షన్ కూడా ఇవ్వలేదు**

**కేంద్ర నిధుల కోసమే పంచాయతీ ఎన్నికల హడావుడి**

**ఇందిరమ్మ ఇళ్లు కాంగ్రెస్ కార్యకర్తలకే ఇస్తున్నారని ఫైర్**

హైదరాబాద్,

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడిచినా ప్రజలకు చేసిందేమీ లేదని, అన్ని వర్గాలను మోసం చేసిందని పాలమూరు ఎంపీ డీకే అరుణ తీవ్రంగా విమర్శించారు. సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం కేంద్ర ప్రభుత్వ నిధుల కోసమే పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తోందని ఆమె ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వ చేతకానితనం వల్లే కేంద్రం నుంచి రావాల్సిన రూ.3000 కోట్ల పంచాయతీ నిధులు ఆగిపోయాయని డీకే అరుణ అన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, ఎన్నికలు జరిగినప్పుడే కేంద్రం నేరుగా గ్రామాలకు నిధులు పంపిస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులోనూ పక్షపాతం చూపిస్తున్నారని, కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకే ఇళ్లు ఇస్తున్నారని ఆరోపించారు. ఈ పథకంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన నిధులు కూడా ఉన్నాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. గత ప్రభుత్వం ఇష్టానుసారంగా మండలాలను ఏర్పాటు చేసిందని, జనాభా ప్రాతిపదికన మండలాలను పునర్వ్యవస్థీకరించాలని డిమాండ్ చేశారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో సరైన ప్రభుత్వ వైద్య సేవలు లేకపోవడం దారుణమన్నారు. చేనేత కార్మికులకు సబ్సిడీ రుణాలు అందించాలని, మహిళల కోసం జూనియర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని కోరారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టిందని, ఈ మోసాలకు మహిళలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు నాగురావు నామాజీ, సత్య యాదవ్, రతంగ్, లక్ష్మీకాంత్, కొండయ్య, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో డ్రగ్స్ ముఠాలపై ఎస్ఓటీ ఉక్కుపాదం

హైదరాబాద్‌లో డ్రగ్స్ విక్రయాలపై పోలీసుల స్పెషల్ డ్రైవ్ ఒకేసారి 8 మంది డ్రగ్ పెడ్లర్లను అరెస్ట్ చేసిన మాదాపూర్ ఎస్ఓటీ న్యూ ఇయర్ వేడుకలే లక్ష్యంగా బెంగళూరు నుంచి డ్రగ్స్ సరఫరా నిందితుల నుంచి హెరాయిన్, ఎండీఎంఏ, గంజాయి స్వాధీనం హైదరాబాద్‌లో నూతన సంవత్సర వేడుకలను లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ విక్రయించేందుకు యత్నిస్తున్న ముఠాలపై మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు దాడులు చేశారు. ఒకేసారి మూడు పోలీస్‌స్టేషన్ల పరిధిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, 8 మంది డ్రగ్స్ పెడ్లర్లను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి భారీగా హెరాయిన్, ఎండీఎంఏ, గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.